రాగం నౌరోజ్ తాళం ఝంపె

జోఅచ్యుతానంద జో జో ముకుంద
రావె పరమానంద రామ గోవింద

౧. నందునింటను జేరి నయము మీరంగ
చంద్రవదనలు నీకు సేవ చేయంగ
నందముగ వారిండ్ల నాడుచుండంగ
మందలకు దొంగ మా ముద్దురంగ

౨. పాలవారాశిలో పవళించినావు
బాలుగా మునుల కభయంబిచ్చినావు
మేలుగా వసుదేవు కుదయించినావు
బాలుడై యుండి గోపాలుడైనావు

౩. అంగుగా తాళ్ళపాకన్నయ్య చాల
శృంగార రచనగా చెప్పెనీ జోల
సంగతిగ సకల సంపదల నీవేళ
మంగళము తిరుపట్ల మదనగోపాల